


**రేవతీ రామక్రిష్ణ**

రైలు వేగాన్ని పుంజుకుంది మళ్ళీ ఆలోచనా తరంగాలు కిరణ్ చంద్రను చుట్టుముట్టాయి. రామూర్తి, తను చిన్నప్పుడు ఆడి. పాడిన రోజులు, కలసిమెలసి తిరిగిన ప్రదేశాలు ఒక్కొక్కటే గుర్తుకు రాసాగాయి. ప్రాయంలో ప్రవేశించిన తర్వాత, చదువురీత్యా, ఆ తర్వాత ఉద్యోగరీత్యా వేరుఅవటం, అప్పుడప్పుడు అనుకోకుండా కలవటం జరుగుతూ వుండేది.

బ్యాంక్‌లో పనిచేస్తున్న రామూర్తి పదివేలు కట్నంతెస్తున్న ఓ కన్నెను శాశ్వత బందీని చేయబోతున్నాడు. స్నేహితుడి పెళ్ళికి ముందుగానే వెళ్లాం అనుకున్నా వీలుపడక విడిగా బయలుదేరాడు కిరణ్ చంద్ర. ఆలోచనలు పూర్తికాకముందే స్టేషన్ రావటంతో, సూట్‌కేస్ తీసుకొని బయటకు వచ్చాడు కిరణ్.

"రిక్షా తెమ్మంటారా బాబూ"

"ఆ.. కన్యకాపరమేశ్వరి సత్రం దగ్గరకు వస్తావా"

"రండి బాబూ....యెల్దాం"

"ఎంత

"దూరంచూసి మీరే ఇవ్వండి.... మీకు తెలీందేముంది.... ఎక్కండి" మామూలు ధోరణిలో అన్నాడు రిక్షా అతను

కొంచెం ఖంగు తిన్నాడు కిరణ్ చంద్ర .. అసలే ఈ వూరు క్రొత్త .. పైగా ఈ సత్రం ఎక్కడుందో ఎంత ఇవ్వాలో అని ఆలోచిస్తూ.

"కష్టం నీది .. నీవే అడుగు"

చెప్పాడు రిక్షాఅతను బేరం సాగింది. చివరకు ఆరిక్షాఎక్కి సత్రం దగ్గరదిగాడు కిరణ్ చంద్ర డబ్బులిచ్చి ఎదురుగా కనిపిస్తున్న పందిరి వున్న ఇంటవైపు నడిచాడు. పెద్దగా సందడి కనబడటంలేదు. ఎవరన్నా కనిపిసారేమోనని అటూ ఇటూ చూస్తున్న కిరణ్ చంద్ర. కనుమరుగయిన కన్నెపిలకోసం ఒక్కసారిగా ఆగాడు.

గుమ్మందాకా వెళ్ళి, "ఏమండి" గటిగానే పిలిచాడు....ఇల్లు లోపలగా వుంది... ముందు ఖాళీసలం బాగా వుంది....పెద పందిరి వేసి వుంది

"ఎవరు కావాలండి." లోపల్నుంచి వస్తున్న ఓ పిల్లాడు అడిగాడు.

"రమాపతిరావుగారిఇలు ఇదేనా"

పిలవాడు సమాధానం చెప్పకుండానే లోపలికి పరిగెత్తాడు. ఏం చేయాలో తోచలేదు కిరణ్ చంద్రకు లోపలకు పోబోతున్న వాడలా లోపల్నుంచి వసున్న అమ్మాయిని చూసి ఆగాడు . ఆశ్చర్యంగా.

కలహంస నడకల కలికి ఈమేనా అన్నట్లుగా వయ్యారంగా అడుగులు వేసుకుంటూ పిల్లవాడి చేయిపుచ్చుకొని వస్తోంది ... ఆ రమణి. నల కలువలను బోలిన కళ్ళు. కుంచెతో దిద్దినట్లుగా కనుబొమ్మలు, తీర్చిదిద్దిన ముక్కు, చూపరులను ఇటే ఆకర్షించే ఆ చక్కదనాన్ని కిరణ్ చంద్ర అలాగే చూస్తూ వుండిపోయాడు.

'ఎవరు కావాలండి" వస్తూ అడిగింది... కోటి వీణా తంత్రులు మ్రోగక పోయినా, కోయిల రవళులు వినిపించక పోయినా, ఆమె గొంతు వింటానికి బాగానే వుంది అనిపించింది కిరణ్ చంద్రకు.

"రమాపతిరావుగారి... " మాట తడబడింది ... ముందుకు సాగలేదు.

"రండి.... లోపల వున్నారు.... బాబాయిగారు" అంటూ లోపలికి త్రోవ తీసింది

ఆమెతో ఏదో మాట్లాడలనే కోరిక కలిగింది . నీ ఎందుకో గొంతులోని మాట పెకిరాలేక పోయింది... అయినా...

"అహా వారిని ఇబ్బంది పెట్టకండి "

ఆశ్చర్యంగా వెను తిరిగింది ఆమె

"పెళ్ళివారు అటె మొగ పెళ్ళివారు" , కొదిగా నసుగుతూ అన్నాడు .. ధారాళంగా ఆడవారితో మాట్లాడటం అలవాటులేదు కిరణ్ చంద్రకు పైగా క్రొత్త సలం .. అందులో పరిచయంలేని వ్యక్తి.... అంతకుమించి ఆకర్షణతో ఆకటుకున్న అతిథి....ఇంకేం మాట్లాడగలడు.

"వాళ్ళింకా రాలేదండి సాయంత్రానికి వస్తారు."

"సాయంత్రానికా ... ఈపాటికి వచ్చేసివుంటారనుకున్నానే" లోపల అనుకోబోయి పైకి అనేశాడు.

"రైలు వచ్చేది సాయంత్రం కదండి " చిరునవ్వుచిందిసూ అన్నది.

"నాకేం తెల్సు ఆ ఆలోచనే రాలా" మనసు అనుకుంటూ, వెనుతిరిగి వెళ్ళబోయాడు.

"ఎక్కడికి వెళ్తున్నారు.. లోపలికి రండి"

"సాయంత్రం వస్తాలెండి " ఏదన్నా లాడ్జిలో దిగుదామని ఆలోచిస్తూ అన్నాడు.

"భలేవారండి... పెళ్ళి వచ్చి ... పైగా మొగ పెళ్ళివారి తరఫున.... ఎక్కడెక్కడో తిరిగి సాయంత్రం వస్తానంటారా.. వూరుగాని వూరులో శ్రీను.... ఆ సూటుకేసు తీసుకో," గలగలా మాటాడింది.

"ఎవరమ్మా .... కాంతి,' లోపల్నుంచి వస్తున్న రమాపతి రావుగారు అడిగారు

"నమస్కారమండి ... నేను రామూర్తి స్నేహితుడ్ని హైద్రాబాద్ నుంచి వస్తున్నాను. నాపేరు కిరణ్ చంద్ర .... లెక్చరర్‌గా పని చేస్తున్నాను," అప్పటిదాకా నసిగిన కిరణ్ ఆయన్ని చూడగానే గడగడా మొదలు పెట్టాడు స్వీయ పరిచయం.

"అలాగా... అక్కడేనుంచున్నారే ....లోపలికిరండి అమ్మాయికాంతి ....మేడమీదగది ఏర్పాటు చేయమ్మా వీరికి."

"అలాగే బాబాయిగారు "అంటూ సూటుకేసుతో లోపలికి వెళ్ళింది కాంతి.

**ఆమె మాటలు వినాలనీ, ఆమెనే చూడాలనీ అనిపిస్తోంది. కిరణ్ చంద్రకు. పదే పదే ఆమెరూపం, అతని కళ్ళల్లో గోచరిస్తోంది. అతని మనస్సంతా ఆమె నిండిపోయింది. అదొక మూగ కోరిక. భోజనం అయిందనిపించి గదిలోకి చేరాడు.....**

"క్షారోజండి మా అమ్మాయినే మీ స్నేహితుడికి ఇస్తున్నాం"

"రమాపతిరావుగారు మీరేనన్న మాట"

"అవును బాబూ ఇప్పుడిప్పుడే మా మట్టాలు వస్తున్నారు. మా చిన్న ప్పుడు పెళ్ళిళ్ళు అంటే మహా సందడిగా వుండేది. పెళ్ళికి ఓ వారం ముందు నుండి పదహారు రోజుల పండగ దాకా. ఇప్పుడు అంతా హడావుడి పెళ్ళిలు ... ముహూర్తం వేళకు దిగుతారు.... భోజనం చేసి వెళ్తారు." ఆయన అనుభవాన్ని వివరిస్తున్నారు

"కాల పరిస్థితులనుబట్టి వచ్చిందండి మార్పు వచ్చేది ఈ రోజులు అట్టా వున్నాయి."

"నిజమే అనుకోండి... అయినా...."

"వుప్మా తీసుకోండి," ఆకు అందిస్తూ అంది కాంతి

"ఇప్పుడెందుకండి" అంటూనే అందుకున్నాడు

ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది కిరణ్ చంద్రకు ఆమె చేతి వ్రేళ్ళ స్పర్శకు ఏదో యని అనుభూతి పొందినటుగా పరవశుడయ్యాడు. కాంతి లోపలికి వెళ్ళింది. వుండబట్టలేక అడిగాడు

"ఈమె మీ తమ్ముడిగారి అమ్మాయా."

"కాదు ...మా రేణుక ... అదే పెళ్ళికూతురు కాసుమేటు ..ప్రక్క వీధిలోనే ఇలు చాలా చనువు వుంటుంది మా ఇంటిల్లిపాదితో"

మంచినీళ్ళుతీసుకువచ్చింది కాంతి.

"కాఫీకూడా సుకురామ్మా"

"అలాగే" అని లోపలికి వెళ్తున్న కాంతి నడకల సోయగాన్ని తదేక దీక్షగా చూస్తున్నాడు కిరణ్ చంద్ర ఉప్మా తినటం మాని.

"ఉప్మా బాగోలేదా.... కాస్త నిమ్మకాయ పంపించమంటారా" ఆదరాగా అడిగారు రమాపతిరావు గారు పెళ్ళికొడుకు స్నేహితుడికి ఉప్మా నచ్చక పోవటంతో అలిగి కూర్చున్నాడు అయన పెద్ద అలుడు పెళ్ళిలో ... ఆ అనుభవం అయన్ని ఎప్పటికీ వెన్నాడుతూనేవుంటుంది

"అబ్బె... అక్కర్లేదండి .. ఏదో ఆలోచిస్తూ" త్వరగా ముగించాడు కిరణ్ చంద్ర

కాఫీతో వచ్చింది కాంతి. కాఫీ అందుకుంటూ ఆమె వేళ్ళు తాకాలను కున్నాడు. కాని పవిత్రత అడ్డువచ్చి ఆగిపోయాడు.

"బాబాయిగారు మిమ్మల్ని పిలుస్తోంది."

"ఇప్పుడే వస్తానండి అమ్మా స్నానానికి ఏర్పాటు చూడు." అంటూ లోపలి వెళ్ళారు రమాపతి రావుగారు

"పంచదార సరిపోయిందా" అంతకన్నా తియ్యదనంగా మాటాడినటుగా అనిపించింది కిరణ్ చంద్రకు.

"పెళ్ళి కుమార్తె మీ కాసుమేటటగా" మాటలు కలపటానికి అన్నాడు కిరణ్ చంద్ర

"అవునండి శ్రీను వారికి గది చూపించు వస్తానండి. లోపలచాలా పనుంది" అంటూ లోపనికి వెళ్ళి పోయింది.

స్నానాదులు ముగించుకొని కిరణ్ చంద్ర మేను వాల్చాడు... ఎప్పుడు నిద్రపటిందో తెలియ లేదు.

"ఏమండి మిమ్మల్ని భోజనానికి లేవమండి .. బాబాయిగారు మీ కోసం ఎదురు చూస్తున్నారు" కాంతి పిలుస్తోంది.

కళ్ళుతెరచి బద్ధకంగా చూసాడు కిరణ్ చంద్ర ఎదురుగా తన్నే చూస్తూ నిలబడ్డ కాంతి కనిపించింది. క్షణకాలం బిత్తరబోయాడు.

"మీరా"

"అవును. శ్రీను ఎన్నిసార్లు పిలిచినా మీరు లేవలేదట. బాబాయి గారు పిలిచినా పల్కలేదట. ఇక నేను వచ్చాను. మంచి నిద్రపట్టిందనుకుంటా. మొహం కడుక్కొరండి భోజనానికి.... అంతా ఎదురు చూస్తున్నారు మీకోసం" వెళ్ళిపోయింది కాంతి

ఆమె మాటలు వినాలనీ, ఆమెనే చూడాలని అనిపిస్తోంది కిరణ్ చంద్రకు. పదే పదే ఆమెరూపం, అతనికళ్ళలో గోచరిస్తోంది. అతని మనస్సంతా ఆమె నిండిపోయింది. అదొక మూగ కోరిక

భోజనం అయిందనిపించి గదిలోకి చేరాడు ఆమె వక్కపొడితో వస్తుందనుకొని ఆశపడ్డాడు నిద్రలోకి జారుకున్నాడు .. సాయంత్రం శ్రీను వచ్చి పెళ్ళివారు వచ్చారు. మిమ్మల్ని పెళ్ళికొడుకు రమ్మంటున్నారు అని కబురు చేరవేశాడు. మకాం విడిదికి మార్చాడు కిరణ్ చంద్ర. ఆమె కనిపిస్తుందేమోనని చూసాడు. అది ఎదురుచూపే అయింది....కబుర్లు, కాలక్షేపాలతో విడిది ఇంట్లో గడిచిపోయింది రాత్రంతా

రాత్రంతా నిద్రలో ఆమె ధ్యానమే ! కాంతి ...ఎంత చక్కని పేరు. చంద్రకాంతి అని పిలుస్తే ఎంత ముద్దుగా వుంటుంది ...ఇవే ఆలోచనలు కిరణ్ చంద్రకు

వివాహ మంటపంలో పెళ్ళితంతు యథావిధిగా జరిగిపోతున్నది. పెళ్ళి చూడటానికి వచ్చినవారు తమ కాలక్షేపాలు తాము చేసుకుంటున్నారు. కిరణ్ చంద్ర మాత్రం కనురెప్పలు కూడా వాల్చకుండా కాంతికే తదేక ధ్యానంతో వీక్షిస్తున్నాడు. కిరణ్ చంద్ర రూపంగా చెప్పుకోక పోయినా అందగాడు కాకపోయినా. చూపరులను ఇటే ఆకట్టుగోకల నిండైన విగ్రహం కలవాడు ... విగ్రహంకన్నా ముందుగా ఆకట్టుకొనేవి అతని తలకట్టు ...మీసకట్టు

"బాబూ" కిరణ్ ధ్యాన్నాని అడ్డువస్తూ పిలిచాడు అతన్ని చూస్తున్న ఓ ముసలాయన.

"..."

"నీపేరేమిటి బాబూ"

"కిరణ్ చంద్ర"

'నన్ను పరమేశం అంటారులే బాబూ . నీకు వివాహమయిందా" ఆసక్తిగా అడిగాడు.

"అబ్బే ఇంకా కాలేదండి"... ఆ ప్రయత్నంలోనేవున్నాను అన్నట్టుగా మాట్లాడాడు కిరణ్ చంద్ర

"మన దే శాఖ"

చెప్పాడు .. ఆయనకు ఇంత ఆసక్తి ఎందుకు కలిగిందో అర్థం కాలేదు....అదే అడిగాడు

"ఇవన్నీ దేనికి అడుగుతున్నారు"

"ఏంలేదు .. ఆడపిల్లలు గల తండ్రికి ఇవిగాక ఏం తెలుసు కుంటాడు. వేరే ఏంపని వుంటుంది బాబూ....మేము ఈ ప్రక్క సందులోనే వుండేది మా అమ్మాయి, పెళ్ళికూతురు క్లాసుమేటు....అదిగో అక్కడ నుంచోనివుందే," అంటూ చేయి చూపించారు ఆయన వేదిక వెపు.

మంగళసూత్ర ధారణ జరుగుతోంది.... పెళ్ళికూతురుకు దగ్గరగా కాంతి మరో ఇద్దరు ఆడపిల్లలు నుంచొని ఆసక్తిగా ఆ దృశ్యాన్ని తిలకిస్తున్నారు.

"పెళ్ళికూతురు ప్రక్కన నుంచొని ఆమెగూడా జడ సరిచేస్తోంది....ఆ అమ్మాయేనా" ఆనందంగా అడిగాడు కిరణ్ చంద్ర....

"అవునుబాబూ"

కిరణ్ చంద్ర మనస్సు ఏదో లోకాల్లో విహరించటం మొదలు పెట్టింది. నిజానికి ఓ పదివేలపాటలో వున్నాడు.... కాని మొదటిచూపులోనే తనలో వింత కోరికలను, అనుభూతిని కలిగించిన ఆమెకోసం పాట విషయంలో పేచీపడకూడదనుకున్నాడు ...ఇదే కాబోలు.


"ప్రథమ చూపులోని ప్రేమ తత్వం"....

"బాబూ .. అమ్మాయి గురించి ని అభిప్రాయం, చెప్పావుకాదు.... కట్నంగురించి నాకు పెద్ద పట్టింపు లేదు."

"ఒక్కసారిగా చెప్పమంటె ఎలా ...మా నాన్నగారితో సంప్ర

పాత

-ఎన్. విశంకర్



చింపండి," అని కాస్త చిటుగా అన్నాడు.

"అలా! బాబా, మరి ఉత్తరమున్న"

"మా రామూర్తికి తెలుసు కదండి," అంటూ అక్షింతలు జల్లే పిపమీద, కాంతికి మరింత దగ్గరగా చేరాలని అటుగా కదిలాడు కిరణ్‌చంద్ర.

రోజులు గడుస్తున్నాయి ...పరమేశంగారి నుండి ఏమన్నా ఉత్తరం వస్తుందేమోనని ఎదురుచూసాడు కిరణ్‌చంద్ర. కాలం ముందుకు సాగుతున్నకొద్దీ కాంతి దూరం అవుతుందేమోననే భయం అతనిలో కలగసాగింది. ఇప్పటికే రెండు, మూడు సంబంధాలు వాళ్ళ నాన్నగారు ప్రసావించటం, ఏం సమాధానం చెప్పాలో తెలియక తప్పించుకోవటం జరిగింది. రామూర్తితో ఆయన ఏమన్నా సంప్రదించాడేమో తెలుసుకుందాం అనిపించింది కిరణ్ చంద్రకు....

కాంతిని చూసిన క్షణంనుండి తనలో కలిగిన కోరిక, చెలరేగిన భావనలు తెలియచేస్తూ, పరమేశం గారు ఆమెపై తన అభిప్రాయాన్ని అడగటం, మొదలయిన విషయాలు రాస్తూ, రామూర్తి అభిప్రాయాన్ని, అతని భార్య ఉద్దేశ్యాన్ని తెలియజేయమంటూ సుదీర్ఘమైన ఉత్తరం రాశాడు కిరణ్‌చంద్ర.

కాలేజినుండి ఇంటికి చేరుకోగానే రామూర్తి రాసిన పెద్ద ఉత్తరం కనిపించింది..కుతూహలంగా కవరు చింపాడు.

డియర్ చంద్రా!

కులసా .... నేనీమధ్య కథలు రాయటం మొదలు పెట్టాను. పత్రికకు పంపించేముందు నీవు చదవాలని నీకు పంపుతున్నాను....చదివి నీ అభిప్రాయం రాస్తావుకదు....

ఇటు
రామూర్తి

"వెధవ .... కాంతి విషయం రాయరా అంటే కథరాసి పైగా నా అభిప్రాయం చెప్పాలంటున్నాడు." కసితీరా మనస్సులో తిట్టుకున్నాడు. అయినా చదవకుండా వుండలేక పోయాడు....

"అమ్మా రాధ ఒకసారి ఇలా రామ్మా"

"వస్తున్నా నాన్న." కొంగుకు చేయిని తుడుచుకుంటూ వచ్చింది రాధ.

"ఈ ఫోటో చూడమ్మా బాగున్నాడు కదూ కట్నం అక్కర్లేదట... కులాల పట్టింపు అంతకన్నా లేదట"


"మళ్ళా ఇంకో కబుర్లరావుకోసం ప్రయత్నం చేస్తున్నారా నాన్నా.... మొన్న జరిగిన అనుభవం చాల్లేదా?"

"పిచ్చితల్లి అందరూ అలాగే వుండాలని ఏముంది....అయినా మన ప్రయత్నం మనం చేయద్దు."

"చేయినాన్నా మంచం పడివున్న అమ్మ జబ్బుకన్నా పెద్ద అమ్మాయి పెళ్ళి ముఖ్యం అనిపించింది నీకు. అమ్మను పోగొట్టావు. వున్న ఇలు అమ్మావు పెదఅమ్మాయి పెళ్ళి అయిందనిపించావు మళ్ళా నాపెళ్ళి తలపెట్టావు... ఏం పెట్టి చేద్దామని నాన్నా".

"నాకు తెలుసమ్మా.... నా అన

హోంవర్క్.... -కందికట్ల




సర్థత పై సంపాదన చేతకాదు వచ్చింది సంసారానికి సరిపోదు అయినా ఎవరికి కావాలమ్మా మన దరిద్రపు ఇబ్బందులు.... తిండి గడవటానికే కష్టమవుతుంటే వేలు ఎలా గుమ్మరిస్తామనుకుంటారో ఈ పెళ్ళి కొడుకులు అయినా ఈసమస్యలు ఎప్పుడూ వుండేవే ఒకసారి ఈ సంబంధం కూడా చూసివస్తా."

"నీఇష్టం నాన్నా"

చిల్లికానీ విలువలేనివాడు కూడ కనీసం కానీకట్నంలేందే పిల్లమొగం చూట్టం లేదు. చదువుతోపాటు రాధలో తీయని కోరికలు పెరిగాయి. కమ్మని కలలు కలిగాయి. భావి జీవితం పూల పాన్పు, అనురాగాల నిలయం అవుతుందనుకుంది. కానీ సమాజంలో తరతరాలుగా కట్నానికి ఇవ్వబడే విలువముందు, స్త్రీ ఇచ్ఛకు విలువ లేదని తెలుసుకొని, తనకు అసలు జీవిత ప్రాంగణంలో అడుగు పెట్టే అవకాశం లేదని, వున్నా అది కేవలం అవమానాలకు, అవసలకు నిలయం అవుతుందని భయపడసాగింది రాధ.

రాధ తండ్రి పత్రికల్లో ఆదర్శపు పెళ్ళి కొడుకుల చుట్టూ తిరిగారు. ఆ ఆదర్శవాదుల మాటలు చాలావరకు నీటి మీద రాతలేనని అనుభవం అయినా ఆశ చావలేదు. ఆ ఆడ పిల్ల తండ్రికి. పత్రికల్లో పేరుకోసం, ఫోటోకోసం సరదా కోసం ఆదర్శాలు వల్లించిన కొంత మంది తగలకపోలేదు ఆయనకు తల తిరిగింది. ఆ పిల్ల అంటే అంత గౌరవభావం వున్నవారిని చూస్తుంటే చెప్పలేక, చెప్పలేక మధన పడుతున్న తండ్రి ఆవేదన, ఆరాటం అర్థం చేసుకోలేని అసమర్థురాలు గాదు రాధ.

అనుకోని ఈ సంఘటన, అతని చేతకానితనం రాధ తండ్రిని పిచ్చి వాడ్ని చేసాయి. కనిపించిన ప్రతి గదిరిలోకి వెళ్ళటం, ప్రతి కన్యకు పెళ్ళి చేయవలసిన బాధ్యత తనదే అన్నట్టుగా. ఎవరో ఒక అమ్మాయిని కనబడ్డ యువకునికి చూపించి పెళ్ళి సంబంధం మాట్లాడటం అతని చర్య అయిపోయింది పాపం.

ఇదీ కథ.... క్లుప్తంగా రాశాను. నీకు అర్థమవటానికి.... చంద్రా నేను నీకొక నగ్నసత్యాన్ని, భయంకరమైన నిజాన్ని విపులంగా తెలియజేయటానికి ఈ కథారూపం నీముందు వుంచాను. ఆనాడు నీకు కాంతిని చూపించి అడిగాడే ఆయనే

రాధ తండ్రి పరమేశంగారు. కాంతి ఆయన కూతురు కాదు. కాంతి, రాధ నా భార్య సహోదరీలు. నీ విషయం ప్రస్తావిస్తే, ఈ విషాద గాధ నాకు చెప్పింది నా భార్య.

జీవితంలో ఎందరో వ్యక్తులు కలుస్తుంటారు. ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి. ప్రతి వ్యక్తికీ, సంఘటనకు జీవితాంతం విలువనిస్తే, మనుడగలో మనస్సంతా కరువవుతుంది. కొంతమందిని తేలికగా మర్చిపోతారు. మరి కొంతమందిని బలవంతంగా మర్చిపోవాలి. ఆ మధురక్షణాలు, అనుభూతులు మదిలో పదిలంగా దాచుకొని... ఇంతా ఎందుకు రాస్తున్నానంటే కాంతి నాన్నగారు పరమేశంగారిలాగే కట్నాలు కానుకలు ఇవ్వలేనివారు ఆయనేకాదు మధ్యతరగతి కుటుంబీకులు చాలామంది. అలా తాకట్టు పెట్టి అప్పు తెస్తేనే తప్ప పిలను గడప దాటించలేక పోతున్నారు. ఆ అవకాశము లేని కాంతి తండ్రి కాంతికి మేనరికాన్ని చేస్తున్నారు. ఇది ఏనాడో తీసుకున్న నిర్ణయం. ఆమెకు ఇషం లేకపోయినా, గత్యంతరంలేక, మనస్సును అవంతంగా చంపుకొని, జీవితంతో రాజీ పడబోతున్నది. నువ్వు ముందుకు వద్దామనుకున్నా, నీజీవితకాలంలో ఇప్పటికే ఆలస్యమయిపోయింది ఆ విషయంలో.

చంద్రా! కాంతి కాబోయేభర్త బోధి రాధ. కాంతిలాంటివాళ్ళు మనచుట్టూ ఎంతోమంది వున్నారు. తరాలు మారినా, మారనిమనం, మనలో పేరుకుపోయిన కట్నకానుకల వ్యామోహం దీనికి కారణం. నేనెవ్వరిని ఈ కట్నాల పిశాచిక వారినుండి కాపాడలేకపోగా. నూరు పిశాచాన్ని అయినందుకు సిగ్గు పడుతున్నాను..అది నా అసమర్థత...

చంద్రా నేనొకటి కోరుతాను కాదనకు. నువ్వు నీసమర్థతను నిరూపించుకో. ఓ కన్నెపిల్ల కమ్మనికలలను కట్నంతో బలితీసుకోకు. ఆదర్శం పేరుకాకుండా హృదయపూర్వకంగా ఈపనిచేయి. భార్యతో సహా పరమేశం గారికి కనిపించు. ఆ గనకు కనీసం ఇటువంటి తృప్తి అన్నా మిగుల్చు... నన్ను అర్థం చేసుకుంటావని తలుస్తూ...

రామూర్తి

అచేతనుడయిపోయాడు కిరణ్ చంద్ర, తలవని ఈ మలుపుకు. ✻